**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం**

**పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు-522034, ఫోన్:+91-863-2524085,7995008933**

**యఫ్ /58/2018** **తేది. 19.12.2018**

**బహిరంగ వేలం ప్రకటన**

పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరులో క్రింద పేర్కొన్న వాటిని అమ్ముటకు నిర్దేశించిన తేదీలలో విశ్వవిద్యాలయం నియమాలను అనుసరించి బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి కల వారు, వేలంలో పాల్గొనదలచిన వారు పూర్తి వివరములు పని దినములలో కార్యాలయంనందు లేదా విశ్వవిద్యాలయం వెబ్ సైట్ నందు పొందగలరు (www.svvu.edu.in)

| **వరుస సంఖ్య** | **వేలం ద్వారా అమ్మబడేవి** | **వేలం తేది** | **సమయం** | **నోటిఫికేషన్ సంఖ్య (నియమ నిబంధనల కొరకు )** |
|---|---|---|---|---|
| 1. | పాత వాహనం (టాటా సుమో ) | 07.01. 2019 | ఉదయం.11.00 | యఫ్ /90/2018 |
| 2 | 30 సంవత్సరాల వయస్సు కల జామయులు చెట్లు (సుమారు 25) | 07.01. 2019 | మద్యాహ్నం 02.30 | యఫ్ /60/2018 |
| 3 | ఒంగోలు జాతి పశువులు (కోడె దూడలు , పెయ్యలు, ఆవులు సుమారు 85) | 08.01. 2019 | ఉదయం. 9.00 | డి/58/2018 |

సం/

ఆఫీసర్ ఇన్ ఛార్జ్

శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం
పశు పరిశోధనా స్థానం

లాం ఫారం
గుంటూరు -522034, ఆంధ్ర ప్రదేశ్
ఫోన్:+91-863-2524085

సంఖ్య: యఫ్ /90/2018 తేది:19.12.2018

**బహిరంగ వేలం ప్రకటన**

పశు పరిశోధనా స్థానం, లాంఫారం, గుంటూరుకు చెందిన కింద పేర్కొన్న పాత పనికి రాని మోటారు వాహనం (స్క్రాప్) యధాతధంగా (ఉన్నది ఉన్నట్లుగా) అమ్ముటకు క్రింది షరతులతో తేది 07.01.2019 ఉదయం 10.00 గంటలకు పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు వారి కార్యాలయం నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు.

| వరుస సంఖ్య | వాహనం రిజిస్టర్డ్ నెంబర్ | వాహనం రకం | కొనుగోలు సంవత్సరం |
|---|---|---|---|
| 1 | AP28U6271 | మోటార్ కార్ (టాటా సుమో ) | 2001 |

**షరతులు:**

1. వేలం నందు ప్రకటించిన పాత, పనికి రాని మోటారు వాహనం (స్క్రాప్) యధాతధంగా (ఉన్నది ఉన్నట్లుగా) వేలం వెయ్యబడును. పైన ప్రకటించిన పాత పనికి రాని మోటారు వాహనంని ప్రకటన తేది నుంచి కార్యాలయపు పని వేళల్లో పరిశీలించుకోవచ్చును.
2. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.20,000.00 (అక్షరములా ఇరవై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకమును "ఆఫీసర్ ఇన్ ఛార్జ్, యల్. ఆర్. యస్, లాం ఫారం" **(Officer Incharge, LRS, Lam Farm)** పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో 07.01.2019ఉదయం 10.00గంటలలోపు కార్యాలయం లో చెల్లించి పేరు నమోదు చేసుకోవలెను. నగదు రూపంలో ధరావత్తు స్వీకరించబడదు. కేవలం ధరావత్తు పైకము చెల్లించిన వారిని మాత్రమే వేలం హాల్ లోనికి అనుమతించబడును.
3. వేలంలో నెగ్గిన వారు వేలం ముగిసిన వెంటనే పాట సొమ్ములో **25%** చెల్లించవలెను. మిగిలిన మొత్తము పైకమును పాట ముగిసిన రెండు రోజులలో అనగా తేది 09.01.2019 సాయంత్రం **5.00** గంటల లోపు ఆఫీసు నందు చెల్లించి రశీదు పొందగలరు. అలా చెల్లించని యెడల ధరావత్తు పైకము మరియు పాట రోజున చెల్లించిన **25 %** సొమ్ము తిరిగి ఇవ్వబడదు. పై వేలం రద్దు పరిచి తిరిగి వేలం నిర్వహించబడును.
4. వేలంలో నెగ్గని వారి ధరావత్తు పైకమును వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించబడును.
5. పాట పూర్తి అయిన తరువాత వారు పాడుకొన్న పాత పనికి రాని మోటారు వాహనము కి పాటదారుడు సొంత కాపలా పెట్టుకోవచ్చు. వాటి కాపలా బాధ్యత ఈ కార్యాలయంనకు సంబంధం లేదు.
6. పాట పూర్తి పైకము చెల్లించి రశీదు ను వెహికల్ ఇన్-ఛార్జ్ కి చూపించిన తరువాత మాత్రమే వాహనమును తీసుకుపోవుటకు అనుమతించబడును.
7. పాటదారుడు వారు పాడుకొన్న వాటిని వారి సొంత ఖర్చులతో తరలించుకోవలసి ఉంటుంది వాహనం రవాణాకి ఈ కార్యలయం ఎటువంటి బాధ్యత వహించదు.
8. పాటదారుడు లేదా అతనికి సంబంధిన వ్యక్తులు కార్యలయపు పని వేళలలో అనగా ఉదయం 08.00 గం. నుంచి సాయంత్రం 04.00గం. లోపు మాత్రమే వారు పాడుకొన్న వాహనంని కేవలం కార్యాలయపు ప్రధాన ద్వారం లేదా కార్యాలయపు అధికారి నిర్దేశించిన ద్వారం ద్వారా మాత్రమే తరలించుకోవలెను .
9. పాటదారులు ఫారం లోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలగచేయరాదు. ఒక వేళ తెలిసి గాని తెలియక గాని నష్టం కలగచేసినచో దాని పూర్తి విలువ పాటదారుని వద్ద నుండి వసూలు చేయు అధికారం ఈ కార్యాలయము వారికి కలదు.
10. వేలం పై తుది నిర్ణయం చేయు సర్వ అధికారములు వేలం కమిటీకి కలవు.

***సం/- ఆఫీసర్ ఇన్ ఛార్జ్***
పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు

నకలు-కు :

1. పంచాయితీ కార్యాలయము- లాం, తాడికొండ.
2. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
3. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
4. కృషి విజ్ఞాన కేద్రం , లాం, గుంటూరు.
5. మండల రెవిన్యూ ఆఫీస్, తాడికొండ
6. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం, తాడికొండ
7. తపాలా కార్యాలయం, గోరంట్ల
8. వేలం కమిటీ సభ్యులకు.

***

**శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం**

**పశు పరిశోధనా స్థానం**

**లాం ఫారం**

గుంటూరు -522034, ఆంధ్ర ప్రదేశ్

ఫోన్:+91-863-2524085

సంఖ్య: యఫ్ /60/2018 తేది:19.12.2018

**బహిరంగ వేలం ప్రకటన**

పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు వారి కార్యాలయపు ఆవరణలో కల సుమారు 30 సంవత్సరాల వయస్సు గల 25 జామయిలు చెట్లను క్రింది షరతులతో అమ్ముటకు తేది 07.01.2019 మధ్యాహ్నం గం.02.30 లకి పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు కార్యాలయం నందు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు.

**షరతులు:**

1. వేలం నందు ప్రకటించిన చెట్లను యధాతధంగా అమ్మబడును.
2. కేవలం జామయిలు చెట్లను మాత్రమే నేల మట్టం వరకు నరుక్కోవలెను. ఇతర చెట్లు (చింత, వేప, దిరిసనం చెట్లను) తాకరాదు.
3. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.5000.00 (అక్షరములా ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకమును తేది 07.01.2019 మధ్యాహ్నం 1 గం.నుండి 2 గం.లలోపు కార్యాలయం లో చెల్లించి పేరు నమోదు చేసుకోవలెను పై తేది తరువాత ధరావత్తు స్వీకరించబడదు. కేవలం ధరావత్తు పైకము చెల్లించిన వారిని మాత్రమే వేలం హాల్ లోనికి అనుమతించబడును.
4. జామయిలు చెట్లకు సంబందించిన మిగిలి పోయిన కొమ్మలు మరియు ఆకులు/చెత్తని ఈ ఫారం పరిసరాల నుంచి పాటదారుడు తన సొంత ఖర్చులతో తొలగించవలెను లేనిచో జమచేసిన ధరావత్తు పైకము తిరిగి ఇవ్వబడదు.
5. వేలంలో నెగ్గిన వారు వేలం ముగిసిన వెంటనే పాట సొమ్ములో **25%** చెల్లించవలెను. మిగిలిన మొత్తము పైకమును పాట ముగిసిన రెండు రోజులలో అనగా తేది 09.01.2019 సాయంత్రం **5.00** గంటల లోపు ఆఫీసు నందు చెల్లించి రశీదు పొందగలరు. అలా చెల్లించని యెడల ధరావత్తు పైకము మరియు పాట రోజున చెల్లించిన **25 %** సొమ్ము తిరిగి ఇవ్వబడదు. పై వేలం రద్దు పరిచి తిరిగి వేలం నిర్వహించబడును.
6. వేలం లో నెగ్గని వారి ధరావత్తు పైకమును వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించబడును.
7. పాట పూర్తి పైకము చెల్లించిన తరువాత మాత్రమే చెట్లను నరుకుటకు మరియు రవాణాకి అనుమతించబడును.
8. చెట్లను నరకటం, లోడింగ్ ఆన్ లోడింగ్ మరియు రవాణా పూర్తి భాద్యత నెగ్గిన పాటదారుడిదే.
9. ఫారెస్ట్ డిపార్టుమెంట్ , టాక్స్ డిపార్ట్ మెంట్స్ నుంచి ఏవైనా అనుమతులు అవసరమైనచో వాటిని పాటదారుడే పొందవలెను.
10. చెట్లను నరకటం మరియు రవాణాని కార్యలయపు పని వేళలలో అనగా ఉదయం 08.00 గం. నుంచి సాయంత్రం 04.00గం. లోపు మాత్రమే చేయవలెను.
11. చెట్లను నరుకుట మరియు రవాణా చేయు మొత్తం పనిని 10 రోజులలో అనగా తేది 20.01.2019 లోపు పూర్తి చేయవలెను చేయలేని యెడల ఆలస్యపు రుసుము క్రింద 10 రోజుల తరువాత ప్రతి రోజుకి 150 రూపాయలు చెల్లించవలెను.
12. పాటదారులు ఫారం లోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలుగచేయరాదు. ఒకవేళ తెలిసి గాని తెలియక గాని నష్టం కలగచేసినచో దాని పూర్తి విలువ పాటదారుని వద్ద నుండి వసూలు చేయు అధికారం ఈ కార్యాలయము వారికి కలదు.
13. వేలం పై తుది నిర్ణయం చేయు సర్వ అధికారములు వేలం కమిటీకి కలవు.

**సం/ఆఫీసర్ ఇన్ ఛార్జ్**

**పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు**

నకలు-కు :

1. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ డిపార్టుమెంటు, గుంటూరు రీజియన్, గుంటూరు.
2. పంచాయితీ కార్యాలయము- లాం , తాడికొండ ,
3. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
4. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
5. కృషి విజ్ఞాన కేద్రం , లాం, గుంటూరు.
6. మండల రెవిన్యూ ఆఫీస్ , తాడికొండ
7. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం , తాడికొండ
8. తపాలా కార్యాలయం, గోరంట్ల
9. వేలం కమిటీ సభ్యులకు

***

శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం
పశు పరిశోధనా స్థానం

లాం ఫారం
గుంటూరు -522034, ఆంధ్ర ప్రదేశ్
ఫోన్:+91-863-2524085

సంఖ్య: డి/25/2018 తేది:19.12.2018

**బహిరంగ వేలం ప్రకటన**

పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు వారి కార్యాలయం నందు సుమారు 85 ఒంగోలు జాతి పశువులను /ఆవులను క్రింది షరతులతో అమ్ముటకు తేది 08.01.2019 ఉదయం 9.00 లకు పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు కార్యాలయం నందు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు.

**షరతులు:**

1. వేలంలో పాల్గొనదలచిన వారు వారి యొక్క అధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం నకలు తో పాటు రూ.2000 .00 (అక్షరముల రెండు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకమును కార్యాలయంలో చెల్లించి పేరు నమోదు చేసుకోవలెను.
2. వేలములో నెగ్గిన వారు వెంటనే ¼వవంతు సొమ్మును చెల్లించవలెను మరియు పూర్తి సొమ్మును పాట పూర్తి అయిన పిదప చెల్లించి పశువులను తోలుకొని పోవలెను.
3. వేలంలో నెగ్గిన వారు ¼వ వంతు ఖరీదు చెల్లించకపోయినా, ఆ సొమ్ము చెల్లించి తక్కిన సొమ్ము చెల్లించకపోయినా ధరావత్తు కోల్పోవుదురు.
4. సొమ్ము చెల్లించినవారు పశువులను వారి సొంత భాద్యత పై పాట ముగిసిన 48 గంటల లో ఫారం నుండి తోలుకొని వెళ్ళవలెను.
5. వేలము నెగ్గిన వారు 11.01.2019 సాయంత్రం 4.00 గం. లోపు పశువులను తోలుకొని వెళ్ళవలెను. లేనిచో వారు ధరావత్తుగా చెల్లించిన సొమ్ము ఫారంనకు జమ చేయబడి వారు పశువులను తీసుకొని వెళ్ళు హక్కు కోల్పోవుదురు.
6. పశువులను 98 గంటల లోపు తోలుకోని పోని యెడల పాట నెగ్గిన వారు మేపు ఖర్చుల నిమిత్తం ప్రతి దినము పశువుకు రూ. 100.00 చొప్పున చెల్లించి సొంత భాద్యత పై తోలుకోని వెళ్ళవలెను. పాట ముగిసిన సమయం నుంచి పశువులను తోలుకోని వెళ్ళు వరకు పశువు యొక్క పూర్తి బాధ్యత పాట నెగ్గిన వారిది. దీనికి ఫారం అధికారులు ఎటువంటి బాధ్యత వహించరు.
7. పాటదారులు ఫారంలోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలుగచేయరాదు. ఒకవేళ తెలిసి గాని తెలియక గాని నష్టం కలగచేసినచో దాని పూర్తి విలువ పాటదారుని వద్ద నుండి వసూలు చేయు అధికారం ఈ కార్యాలయము వారికి కలదు.
8. వేలము నిభందనలలో పశువుల సంఖ్యలో మార్పులు చేర్పులుచేయుటకు వేలము కమిటీకిహక్కులు కలవు.
9. వేలము లో పాల్గొనదలచినవారు వేలము వేయు పశువులను ఫారం పని చేయు వేళలలో తేది 05. 01. 2019 నుండి చూసుకోవచ్చు.

సం/

**ఆఫీసర్ ఇన్ ఛార్జ్**

**పశు పరిశోధనా స్థానం, లాం ఫారం, గుంటూరు**

నకలు-కు :

1. పంచాయితీ కార్యాలయము- లాం , తాడికొండ ,
2. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
3. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం), లాం, గుంటూరు.
4. కృషి విజ్ఞాన కేద్రం , లాం, గుంటూరు.
5. మండల రెవిన్యూ ఆఫీస్ , తాడికొండ
6. మండల అభివృద్ధి అధికారి కార్యాలయం , తాడికొండ
7. తపాలా కార్యాలయం, గోరంట్ల
8. వేలం కమిటీ సభ్యులకు

***